# TET – 2018

## PAPER - II (A) - TELUGU LANGUAGE

## 19-6-2018 - S-1

1. Every aspect that effects an individual other than his genes is related to
   1. Growth
   2. Development
   3. Maturation
   4. Environment

   జన్యువులు తప్ప వ్యక్తిని ప్రభావితం చేసే ప్రతి అంశం దీనికి సంబంధించినది

   1. పెరుగుదల
   2. వికాసం
   3. పరిణతి
   4. పరిసరం

2. This indicates the changes that are rigid and happen in a particular pattern -

   1. Growth
   2. Development
   3. Heredity
   4. Environment

   నిర్దిష్టమైన క్రమానుగత పద్ధతిలో జరిగే స్థిరమైన మార్పులను సూచించేది

   1. పెరుగుదల
   2. వికాసం
   3. అనువంశికత
   4. పరిసరాలు

3. Exactly measurable change in an organism is

   1. Heredity
   2. Growth
   3. Maturation
   4. Development

   జీవిలో ఖచ్చితంగా కొలవగలిగే మార్పు

   1. అనువంశికత
   2. పెరుగుదల
   3. పరిపక్వత
   4. వికాసం

4. The individual's physical growth is controlled by

   1. Pituitary gland
   2. Adrenal gland
   3. Thyroid gland
   4. Para thyroid gland

   వ్యక్తి శారీరక పెరుగుదలను నియంత్రించేది

   1. పీయూష గ్రంథి
   2. అడ్రినల్ గ్రంథి
   3. థైరాయిడ్ గ్రంథి
   4. పారా థైరాయిడ్ గ్రంథి

5. The developmental theory proposed by Piaget

   1. Theory of moral development
   2. Theory of social development
   3. Theory of cognitive development
   4. Theory of language development

   పియాజే ప్రతిపాదించిన వికాస సిద్ధాంతం

   1. నైతిక వికాస సిద్ధాంతం
   2. సాంఘిక వికాస సిద్ధాంతం
   3. సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతం
   4. భాషా వికాస సిద్ధాంతం

6. Lawrence Kohlberg explained his theory of Moral development in the following number of levels and stages

   1. 3 levels – 6 stages
   2. 4 levels – 2 stages
   3. 6 levels – 3 stages
   4. 3 levels – 4 stages

   లారెన్స్ కోల్‌బర్గ్ తన నైతికవికాస సిద్ధాంతంలో ప్రతిపాదించిన స్థాయిలు - దశలు

   1. 3 స్థాయిలు - 6 దశలు
   2. 4 స్థాయిలు - 2 దశలు
   3. 6 స్థాయిలు - 3 దశలు
   4. 3 స్థాయిలు - 4 దశలు

7. The theorist who explained about 'Language Acquisition Device' – LAD is

   1. Vygotsky
   2. Piaget
   3. Kohlberg
   4. Chomsky

   'భాషా గ్రహణ యంత్రం' గురించి వివరించిన సిద్ధాంతకర్త

   1. వైగోట్‌స్కీ
   2. పియాజే
   3. కోల్‌బర్గ్
   4. చామ్‌స్కీ

8. Erickson has developed his theory basing on this Psychologist's theory

1. Freud
2. Bruner
3. Pavlov
4. Bandura

ఈ మనోవిజ్ఞానశాస్త్రవేత్త సిద్ధాంతం ఆధారంగా ఎరిక్‌సన్ తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు

1. ఫ్రాయిడ్
2. బ్రూనర్
3. పావ్‌లోవ్
4. బండూరా

9. "The ability to think abstractly is intelligence" – defined by

1. Binnet
2. Termen
3. Simon
4. Guilford

"అమూర్తంగా ఆలోచించగలిగే సామర్థ్యమే ప్రజ్ఞ'' అని నిర్వచించినవారు

1. బినే
2. టెర్మన్
3. సైమన్
4. గిల్‌ఫర్డ్

10. Howard Gardener proposed the theory of

1. Mental age
2. Two factor theory
3. Emotional intelligence
4. Multiple intelligence

హోవార్డ్ గార్డ్‌నర్ ప్రతిపాదించిన సిద్ధాంతం

1. మానసిక వయస్సు
2. ద్వికారక సిద్ధాంతం
3. ఉద్వేగ ప్రజ్ఞ
4. బహుళ ప్రజ్ఞ

11. Investigating solutions to problems of real life is called

1. Experimental research
2. Longitudinal studies
3. Action research
4. Cross-sectional studies

నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను అన్వేషించే ప్రక్రియే

1. ప్రయోగాత్మక పరిశోధన
2. దీర్ఘకాల అధ్యయనాలు
3. చర్యాత్మక పరిశోధన
4. పరిచ్ఛేదన అధ్యయనాలు

12. An example for Defense mechanism is

1. Hallucinations
2. Delusions
3. Dementia
4. Projection

రక్షక తంత్రాలకు ఉదాహరణ

1. భ్రమలు
2. భ్రాంతులు
3. మతిభ్రంశం
4. ప్రక్షేపణం

13. Almost a permanent change in behavioural style of an individual as a result of reinforced practice is

1. Learning
2. Motivation
3. Aspiration
4. Memory

పునర్బలనం చెందిన ఆచరణ వలన వ్యక్తి ప్రవర్తన తీరులో ఏర్పడే దాదాపు శాశ్వతమైన మార్పే

1. అభ్యసనం
2. ప్రేరణ
3. కాంక్ష
4. స్మృతి

14. Without motivation this does not happen

1. Learning
2. Adjustment
3. Conflict
4. Development

ప్రేరణ లేనిదే ఇది జరగదు

1. అభ్యసనం
2. సర్దుబాటు
3. సంఘర్షణ
4. వికాసం

15. Learning principle that encourages drilling is

1. Law of effect
2. Law of readiness
3. Law of extinction
4. Law of exercise

కంఠస్థం చేయడాన్ని (drilling) ప్రోత్సహించే అభ్యసన నియమం

1. ఫలిత నియమం
2. సంసిద్ధతా నియమం
3. విరమణ నియమం
4. అభ్యాస నియమం

16. The name of the book written by Ivan Pavlov

    1. Conditioned Reflex
    2. On Memory
    3. The Work of Digestive Glands
    4. Education – Democracy

    ఇవాన్ పావ్‌లోవ్ రచించిన గ్రంథం

    1. కండిషన్డ్ రిఫ్లెక్స్
    2. ఆన్ మెమరి
    3. ది వర్క్ ఆఫ్ డైజెస్టివ్ గ్లాండ్స్
    4. ఎడ్యుకేషన్ - డెమోక్రసి

17. Name the Psychologist who proposed schedules of reinforcement

    1. Ivan Pavlov
    2. Skinner
    3. Bandura
    4. Kohler

    'పునర్బలన నియమాల'ను ప్రతిపాదించిన మనోవిజ్ఞానశాస్త్రవేత్త

    1. ఇవాన్ పావ్‌లోవ్
    2. స్కిన్నర్
    3. బండూర
    4. కోహెలర్

18. Name the psychologist who explained the importance of cooperative learning

1. Kohler
2. Koffka
3. Vygotsky
4. Chomsky

సహకార అభ్యసనం (cooperative learning) ప్రాముఖ్యతను గురించి వివరించిన మనోవిజ్ఞానశాస్త్రవేత్త

1. కోహలర్
2. కోఫ్కా
3. వైగోట్స్కీ
4. చామ్‌స్కీ

19. The theory of Hierarchy of needs was proposed by

1. Mc Cleland
2. Atkinson
3. Gardner
4. Maslow

అవసరాల అనుక్రమణిక సిద్ధాంతంను ప్రతిపాదించినవారు

1. మెక్ క్లిలాండ్
2. అట్కిన్‌సన్
3. గార్డ్‌నర్
4. మాస్లో

20. Relearning is also called as

1. Recognition
2. Recall method
3. Saving method
4. Active memory

పునరభ్యసనానికి మరోపేరు

1. గుర్తింపు
2. పునఃస్మరణ
3. పొదుపు పద్ధతి
4. క్రియాత్మకస్మృతి

21. Consciously forgetting bad and annoying experiences is called,

1. Interference
2. Retention
3. Repression
4. Fugue

ఇష్టంలేని, మనస్సుకు బాధను కలిగించే విషయాలను అచేతనంలోకి నెట్టివేసి మరచిపోవడం అనేది

1. అవరోధం
2. ధారణ
3. దమనం
4. ఫ్యూగ్

22. An individual's proficiency in Hindi language does not help him in learning swimming. Type of transfer here is

1. Positive transfer
2. Negative transfer
3. Zero transfer
4. Bilateral transfer

ఒక వ్యక్తికి హిందీ భాషలోగల ప్రావీణ్యం అతను ఈత నేర్చుకోవడానికి దోహదపడలేదు. ఇక్కడి బదలాయింపు రకం

1. అనుకూల బదలాయింపు
2. ప్రతికూల బదలాయింపు
3. శూన్య బదలాయింపు
4. ద్విపార్శ్వ బదలాయింపు

23. The IQ of Trainable 'Mentally Retarded' Individuals is

1. < 29
2. 30 - 50
3. 50 - 70
4. 70 - 90

శిక్షణ ద్వారా లబ్ధి పొందగల 'మానసిక వికలాంగుల' ప్రజ్ఞాలబ్ధి

1. 29 కన్నా తక్కువ
2. 30 - 50
3. 50 - 70
4. 70 - 90

24. Learning item should be taught in enactive, iconic, symbolic sequence, stated by

1. Bruner
2. Bandura
3. Vygotsky
4. Koffka

అభ్యసన అంశాన్ని క్రియాత్మక, చిత్రప్రతిమ, ప్రతీకాత్మక క్రమంలో బోధించాలని పేర్కొన్నవారు

1. బ్రూనర్
2. బండూరా
3. వైగోట్‌స్కీ
4. కోఫ్కా

25. The programmed learning was the product of the following theory

1. Classical conditioning
2. Trial and error learning
3. Operant conditioning
4. Insightful learning

కార్యక్రమయుత అభ్యసనం క్రింది అభ్యసన సిద్ధాంత ఫలితంగా ఏర్పడినది

1. సంప్రదాయక నిబంధనం
2. యత్న-దోష అభ్యసనం
3. కార్యసాధక నిబంధనం
4. అంతర్‌దృష్టి అభ్యసనం

26. Right to Education Act was enacted in the year

విద్యాహక్కు చట్టం, చట్టంకాబడిన సంవత్సరం

1. 2005
2. 2009
3. 2010
4. 2011

27. RMSA programme is related to offer qualitative education to this school level

1. Pre-primary level
2. Primary level
3. Secondary and Senior Secondary level
4. Degree level

RMSA కార్యక్రమం ఈ పాఠశాల స్థాయిలకు గుణాత్మక విద్యను అందించడానికి సంబంధించినది

1. పూర్వప్రాథమికస్థాయి
2. ప్రాథమికస్థాయి
3. సెకండరీ మరియు సీనియర్ సెకండరి స్థాయి
4. డిగ్రీ స్థాయి

28. Assessment of Essay type and short answer type questions belong to this type of evaluation in CCE

1. Summative
2. Formative
3. Qualitative
4. Quantitative

విద్యార్థులు రాసే వ్యాసరూప, లఘురూప సమాధాన ప్రశ్నలు CCE లో ఈ మూల్యాంకన రకానికి సంబంధించినవి

1. సంగ్రహణాత్మక
2. నిర్మాణాత్మక
3. గుణాత్మక
4. పరిమాణాత్మక

29. An individual's readiness to respond to a particular situation, person, object in a consistent manner is

1. Value
2. Stimulus
3. Interest
4. Attitude

ఒకానొక పరిస్థితి, వ్యక్తి, వస్తువు పట్ల పొందికగా ప్రతిస్పందించడానికి వ్యక్తికి ఉండే సంసిద్ధతే

1. విలువ
2. ఉద్దీపన
3. అభిరుచి
4. వైఖరి

30. Name the Psychologist who conducted experiments on imitation in learning is

1. Alfred Binet
2. Skinner
3. Albert Bandura
4. Kohler

అభ్యసనంలో అనుకరణ ప్రక్రియపై ప్రయోగాలు చేసిన మనోవిజ్ఞానశాస్త్రవేత్త

1. ఆల్‌ఫ్రేడ్ బినె
2. స్కిన్నర్
3. ఆల్‌బర్ట్ బండూరా
4. కోహెలర్

31. "అమరదైత్య వరులమై యబ్ధి ద్రత్తుమా'' ఈ పద్యపాదానికి భావం

1. దేవతలు, రాక్షసుల్లా యుద్ధం చేద్దామా!
2. బలిచక్రవర్తిలా మారి సముద్రం అడుగున ఉందామా!
3. దేవతలు, రాక్షసుల్లా కలిసి సముద్రాన్ని మధిద్దామా!
4. గంధర్వులు, రాక్షసుల్లాగ పాటలు పాడదామా!

32. వాడి మీద మెల్లగా చెయ్యివేసి, నడిపించుకొనివచ్చి కుర్చీలో కూర్చోబెట్టాను - ఈ వాక్యం

1. సమప్రాధాన్యంగల వాక్యాలు ఏక వాక్యంగా ఏర్పడటం
2. ఒక సమాపకక్రియ, అనేక అసమాపక క్రియలతో కూడి ఉండటం
3. ఒక అసమాపక క్రియ, మిగిలినవి సమాపక్రియలు కలిగి ఉండటం
4. క్రియలన్నీ వర్తమాన కాలంలో ఉండటం

33. "హరిత్తులు నీ బొమ్మల చెంత ముగ్ధ గతినందున్''. ఈ వాక్యంలో 'హరిత్తులు' అను పదానికి అర్థం

1. పులులు
2. నాగళ్ళు
3. సింహాలు
4. పాములు

34. 'ప్రకటన పాఠం' ఈ ప్రక్రియకు చెందినది

1. గేయం
2. ద్విపద
3. వచనకవిత
4. ముత్యాలసరం

35. 'పారు' అనే క్రియారూపానికి నానార్థాలు

1. పాలు, క్షీరం
2. ప్రవహించు, పరిగెత్తు
3. కీర్తి, యశస్సు
4. ప్రవహించు, నాశనం

36. జిడ్డు కృష్ణమూర్తి రచన "ఎ టైమ్‌లెస్ స్ప్రింగ్" ను అరుణామోహన్ ఈ పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు

1. గరుడయానం
2. స్వేచ్ఛ
3. నీవే ప్రపంచం
4. అనాది స్రోతస్సు

37. పుస్తకాలను లోతుగా అధ్యయనం చేయడాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఉద్దేశ్యంగాగల పాఠ్యాంశం

1. బతుకు పుస్తకం
2. ధర్మదీక్ష
3. మాప్రయత్నం
4. గోరంత దీపాలు

38. “సైరికా, నీవు భారత క్ష్మాతలాత్మ
గౌరవ పవిత్ర మూర్తివి, శూరమణివి” అని పొగిడినవారు

1. శిల్పి గురించి గుర్రం జాషువా
2. భారతీయుని గురించి జ్ఞానానందకవి
3. రైతును గురించి దువ్వూరి రామిరెడ్డి
4. శివాజీ గురించి గడియారం శేషశాస్త్రి

39. దృష్టాంతాలంకార లక్షణం

1. ఉపమాన, ఉపమేయాల మధ్య అభేదం
2. జాతి, గుణ, క్రియాదుల వర్ణన
3. విడిచిపెట్టిన పదాన్ని గ్రహించుట
4. వాక్యాలకు బింబ ప్రతిబింబత్వం

40. “వృక్షము+న” అని ఉన్నప్పుడు లు, ల, నల సంధి జరిగితే

1. ముపర్ణలోపం, పూర్వస్వరానికి దీర్ఘం వస్తాయి.
2. ముపర్ణ ఆగమం, పూర్వస్వరానికి హ్రస్వం వస్తాయి.
3. ముపర్ణలోపం, ‘లు’ ఆగమం వస్తుంది.
4. పూర్వస్వరం లోపం, ముపర్ణ ఆగమం వస్తాయి.

41. యౌవనము ఝరీవేగతుల్యం - ‘ఝరీ’ అనగా వ్యుత్పత్త్యర్థం

1. కాలక్రమమున పెరుగునది
2. కాలక్రమమున స్వల్పమై పోవునది
3. చంద్రోదయం వలన వృద్ధి పొందునది
4. నీటిని నిలువ ఉంచునది

42. జతపరచండి.

(అ) మీరు రావద్దు (య) అనుమతి

(ఆ) మీరు రావలసిందే (ర) నిషేధం

(ఇ) మీరు రావొచ్చు (ల) విధ్యర్థకం

1. అ - య; ఆ - ర; ఇ - ల
2. అ - ల; ఆ - య; ఇ - ర
3. అ - ర; ఆ - ల; ఇ - య
4. అ - ల; ఆ - ర; ఇ - య

43. 'వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింప' - ఈ వాక్యంలో శిరీషపుష్పమనగా

1. మంకెనపూవు
2. మోదుగుపూవు
3. దిరిసెనపూవు
4. సంపెంగపూవు

44. 'రఘువరేణ్య క్రోధరసము లంకకు ముట్ట గ్రొవ్వారు కాలువ ద్రవ్వెననగ' ఈ పద్యపాదాలలో అలంకారం

1. అర్థాంతరన్యాస
2. రూపకాలంకారం
3. అతిశయోక్తి
4. ఉత్ప్రేక్షాలంకారం

45. విద్వాన్ విశ్వం అసలు పేరు

1. మీసరగండ విశ్వరూపాచారి
2. మీసరగండ అనంతాచారి
3. మీసరగండ లక్ష్మణాచారి
4. మీసరగండ వీరరాఘవాచారి

46. "కూలీ నుండి కళాప్రపూర్ణ వరకు" ఎవరి ఆత్మకథ

1. గుర్రం జాషువా
2. జ్ఞానానందకవి
3. సి. నారాయణరెడ్డి
4. నార్ల వేంకటేశ్వరరావు

47. "కవిత లక్ష్మీశ, సర్వజగన్నివేశ
విమల రవికోటి సంకాశ వేంకటేశ"
ఈ మకుటంతో శతకాన్ని రచించిన కవి

1. తాళ్ళపాక పెద్ద వెంకటాచార్యులు
2. తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు
3. తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు
4. తాళ్ళపాక వీర రాఘవాచార్యులు

48. ఊరూరం జనులెల్ల బిచ్చమిడరో, యుండం గుహల్గల్గవో
పై పద్యపాదంలో యతి అక్షరాలను గుర్తించండి

1. ఊ - బి
2. ఊ - యుం
3. ఊ - డం
4. ఊ - రో

49. పూర్వ పదార్థ ప్రధానంగల తత్పురుష సమాసానికి మరొకపేరు

1. ఏకదేశీసమాసం
2. షష్ఠీ తత్పురుష సమాసం
3. ద్విదేశీ సమాసం
4. సప్తమీ తత్పురుష సమాసం

50. పక్షము - అను పదానికి వికృతి

1. వక్క
2. వైపు
3. పక్క
4. పసరం

51. "వారిజగర్భుడు" అను పదానికి పర్యాయపదాలు

1. సూర్యుడు, రవి
2. రవి, బ్రహ్మ
3. బ్రహ్మ, చతుర్ముఖుడు
4. రవి, చతుర్ముఖుడు

52. "విశేష జ్ఞానం సంపాదించు" అనే అర్థం వచ్చే జాతీయాన్ని గుర్తించండి.

1. నల్లేరుపై బండి నడక
2. నాలుగాకులెక్కువ చదవడం
3. భగీరథ ప్రయత్నం
4. నోరు మెదల్పుట

53. “మాతీరు ముక్కు ముత్యాలగుదురెమీరు”
అని మనుష్యుల్ని ప్రశ్నించినది

1. వెన్నెల
2. పూవు
3. రైతు
4. శిల్పి

54. ఉత్పల లక్ష్మణరావుగారి ఆత్మకథ పేరు

1. ప్రాచీన భారతంలో బానిసలు
2. అతడు ఆమె
3. బతుకు పుస్తకం
4. బందిపోట్లు

55. “కూళతో స్నేహం” ఎలాంటిదని కవి భావన

1. కొట్టుకొను వాజమ్మ
2. గొంతులో శల్యమ్ము
3. కీర్తివచ్చుట కల్ల
4. నరుడు తన్నున బాల్చి

56. ఆత్మవిశ్వాసం అవయవలోపాన్ని జయిస్తుందని చెప్పడమే
ఉద్దేశ్యంగల పాఠ్యాంశం

1. జారినగుండె
2. మధువనం
3. మేముసైతం
4. కళ్ళుండీ చూడలేక

57. కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

బదరికావనంబు నందు సారోదంబను కాసారంబు గలదు. అక్కడికొక ముసలి కొక్కెర వచ్చి నయనంబులు నిమీలించి, యాహారంబు మాని దుష్కరంబైన వ్రతంబు బూను దానివలె ఒంటికాలిపై నిలువంబడియుండెను. చేఱువ బాఱాడు మీనంబులనైన చూడనొల్లదు.

పై గద్యంలో ఉపసర్గలను గుర్తించండి.

1. అందు, నన్
2. దుస్, ఆఙ్, ని
3. నిమ్, పై
4. మీన్, వలె

58. కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

బదరికావనంబు నందు సారోదంబను కాసారంబు గలదు. అక్కడికొక ముసలి కొక్కెర వచ్చి నయనంబులు నిమీలించి, యాహారంబు మాని దుష్కరంబైన వ్రతంబు బూను దానివలె ఒంటికాలిపై నిలువంబడియుండెను. చేఱువ బాఱాడు మీనంబులనైన చూడనొల్లదు.

బదరికావనంలో ఉన్న సారోదం అనేది

1. పర్వతం
2. నది
3. సరస్సు
4. చెట్టు

59. కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

బల్లిదుడైన సత్ప్రభువు పాయక యుండినగాని, రచ్చలో
జిల్లరవారు నూరుగురు సేరిన దేజము గల్గ దెయ్యెడిన్
చల్లని చందురుండెడసి సన్నపు జుక్కలు కోటియున్నరం
జిల్లునె వెన్నెలల్ జగము చీకటులన్నియు బాయ, భాస్కరా!

సభ వీరివలన రంజిల్లును

1. చిల్లర వారున్నప్పుడు
2. నూరుగురు ఉన్నప్పుడు
3. బాలిశులు ఉన్నప్పుడు
4. సత్ప్రభువు ఉన్నప్పుడు

60. కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

బల్లిదుడైన సత్ప్రభువు పాయక యుండినగాని, రచ్చలో
జిల్లరవారు నూరుగురు సేరిన దేజము గల్గ దెయ్యెడిన్
చల్లని చందురుండెడసి సన్నపు జుక్కలు కోటియున్నరం
జిల్లునె వెన్నెలల్ జగము చీకటులన్నియు బాయ, భాస్కరా!

చుక్కలను శతక కర్త పోల్చినది

1. చిల్లర వారితో
2. నక్షత్రములతో
3. చంద్రునితో
4. సత్ప్రభువుతో

61. This town is surrounded by hills and ancient <u>ruins</u>.
The meaning of ‘ruins’ is;

1. Rivers and seas.
2. Temples and forts.
3. Collapsed and decayed buildings.
4. Green fields.

62. Choose the word that refers to ‘a number of judges’

1. Troupe
2. Vacation
3. Passage
4. Bench

63. Choose the word with a prefix.

1. Under
2. Unhappy
3. Umbrella
4. University

64. Choose the word with correct spelling.

1. Scent
2. Beedle
3. Parishe
4. Laddle

65. Choose the Homophone of ‘died’.

1. Deed
2. Dead
3. Dried
4. Dyed

66. He is a <u>huge</u> fan of games.

Choose the antonym of the word ‘huge’.

1. Big
2. Strong
3. Ordinary
4. Sincere

67. He <u>came up</u> with a new idea to solve my problems.

Choose the meaning of the phrasal verb ‘came up’.

1. Fixed
2. Fought
3. Thought
4. Removed

68. He cannot run fast.

This sentence indicates;

1. ability
2. power
3. inability
4. disability

69. We should help ……….. weak.

Choose the correct article that fits the blank.

1. a
2. an
3. the
4. No article is needed.

70. Sriram always argues ………. his brother.

Choose the correct preposition that fits the blank.

1. to
2. with
3. into
4. by

71. Ganesh, who is the tallest boy in the class, is my best friend.

This sentence has;

1. A defining relative clause.
2. A non-defining relative clause.
3. A noun clause.
4. An adverbial clause.

72. He may not have stolen the pen.

This sentence indicates;

1. a purpose
2. a certainty
3. a doubt
4. an interest

73. He doesn’t like tea.

Choose the correct question tag for this sentence.

1. does he ?
2. doesn’t he ?
3. isn’t he ?
4. is he ?

74. Who is that in a car

This sentence ends with;

1. a comma
2. an exclamatory mark
3. a full stop
4. a question mark

75. ‘Who is that?’ said Amma.

The correct reported speech of this sentence is;

1. Amma said that is what.
2. Amma asked that is what.
3. Amma said that was what.
4. Amma asked who that was.

76. One of my friends …………… a new car

Choose the correct form of verb that fits the subject.

1. are
2. have
3. has
4. will

77. My mother ………… sweets at this moment.

Choose the correct tense form that fits the blank.

1. is making
2. was making
3. making
4. made

78. He was the first to <u>voice</u> the question.

The part of speech of the word, ‘voice’ is;

1. a noun
2. a verb
3. an adjective
4. an adverb

79. Choose the linker that can be used ordering points.

1. Thus
2. Thirdly
3. At the same time
4. On the other hand

80. I could not stop laughing when he told jokes
This sentence has;

1. one main clause
2. one subordinate clause
3. one main clause and one subordinate clause
4. two subordinate clauses and a main clause.

81. Choose the grammatically correct sentence.

1. These all book are interesting.
2. These all books are interesting.
3. All these books are interesting.
4. All this books are interesting.

82. We use a comma ;

1. to separate the subject and predicate.
2. to separate a subordinate clause from the rest of the sentence.
3. to end each sentence in a poem.
4. to end an imperative sentence.

83. Choose the sentence in passive voice.

1. She was rescued and placed in a home.
2. She has rescued and placed in a home.
3. She had rescued and placed in a home.
4. She will be in a home.

84. Varun is ………….. Gopi.

Choose the grammatically correct expression that fits the blank.

1. taller to
2. taller then
3. taller than
4. the tallest of

85. In a letter applying for a job, we write the following.

1. Educational qualification of the applicant.
2. The details of the applicant's friends.
3. The details of the applicant's village.
4. The pilgrim places visited by the applicant.

86. Choose the list of words with the correct alphabetical order.

1. gesture, great, gate, greatest
2. gate, gesture, great, greatest
3. gate, great, greatest, gesture
4. great, greatest, gesture, gate

87. Yesterday I bought a mopping cloth.
Choose the synonym of the word 'mopping'.

1. Wearing
2. Stitching
3. Dressing
4. Cleaning

88. He was very fond ………….. Jimmy.

Choose the correct preposition that fits the blank.

1. for
2. of
3. to
4. with

89. Read the following passage and choose the correct answer to the question.

Character is destiny. Character is that on which the destiny of a nation is built. One cannot have a great nation with men of small character. We must have young men and women who look upon others as the living image of themselves as our Shastras have so often declared.

. This passage is about;

1. Character
2. Images
3. Destiny of the speaker
4. Nationality

90. Read the following passage and choose the correct answer to the question.

Character is destiny. Character is that on which the destiny of a nation is built. One cannot have a great nation with men of small character. We must have young men and women who look upon others as the living image of themselves as our Shastras have so often declared.

Young men and women should;

1. treat others as themselves.
2. have small character.
3. have Shastras in hand.
4. have weak character

91. కాసుల పురుషోత్తమ కవి వ్యాజస్తుతి రూపంలో రచించిన శతకం

1. రఘునాయక శతకం
2. ఆంధ్రనాయక శతకం
3. మానసబోధ శతకం
4. భక్త చింతామణి శతకం

92. రామరాజ భూషణుడు రచించిన హరిశ్చంద్ర నలోపాఖ్యానం అనేది ఒక

1. నాటకం
2. ప్రబంధం
3. పురాణం
4. ద్వ్యర్థికావ్యం

93. కందుకూరి రుద్రకవి రచించిన యక్షగానం

1. అక్కమహాదేవి చరిత్ర
2. నౌకా విజయము
3. సుగ్రీవ విజయము
4. రుక్మిణీ కృష్ణవివాహం

94. బద్దెన కాలం

1. 13వ శతాబ్ది
2. 11వ శతాబ్ది
3. 16వ శతాబ్ది
4. 20వ శతాబ్ది

95. నత్కీరుని కథ కనిపించే రచన

1. కాశీ ఖండము
2. పాండురంగ మాహాత్మ్యము
3. ఘటికాచల మాహాత్మ్యము
4. శ్రీకాళహస్తి మాహాత్మ్యము

96. శృంగార శాకుంతల కావ్యాన్ని రచించిన పిల్లలమఱ్ఱి వీరభద్రుని మరో రచన

1. మనుచరిత్రము
2. వీరభద్రవిజయము
3. జైమినిభారతము
4. రాజశేఖరచరిత్రము

97. ఘంట సింగనకు గల బిరుదు

1. వాగనుశాసనుడు
2. ప్రబంధ పరమేశ్వరుడు
3. మలయ మారుత కవి
4. కవిసార్వభౌముడు

98. పెద్దన 'మనుచరిత్ర'కు మూలమైన గ్రంథం

1. మార్కండేయపురాణం
2. అగ్నిపురాణం
3. బ్రహ్మపురాణం
4. బ్రహ్మవైవర్తపురాణం

99. పాండురంగ మాహాత్మ్యంలో వంశ ప్రతిష్ఠకు మచ్చతెచ్చిన పాత్ర

1. గుణనిధి
2. నిగమశర్మ
3. సుశీల
4. నిగమశర్మ అక్క

100. నిరుపహతీ స్థలంబు, రమణీ ప్రియదూతిక తెచ్చియిచ్చు.... అనే పద్యంతో కావ్య రచనానుకూల పరిస్థితుల ఏర్పాటు కోరినట్లు ప్రసిద్ధి పొందినవారు.

1. శ్రీనాథుడు
2. నన్నయ
3. పెద్దన
4. రామరాజభూషణుడు

101. 'రవి కాంచనిచో కవి కాంచును కదా' అన్న ప్రబంధ కవి

1. భట్టుమూర్తి
2. శ్రీనాథుడు
3. అల్లసాని పెద్దన
4. తిక్కన

102. సిరిగల వానికి చెల్లును తరుణుల పదియారువేల తగ పెండ్లాడన్....
ఈ పద్యం.

1. శ్లోకం
2. ప్రబంధం
3. కావ్యం
4. చాటువు

103. దువ్వూరి రామిరెడ్డి గారి ప్రణయ కవిత్వానికి మంచి ఉదాహరణగా నిలిచే కావ్యం.

1. కడపటి వీడ్కోలు
2. క్రీస్తుచరిత్ర
3. కృష్ణపక్షము
4. శివభారతము

104. మొదటి ప్రపంచయుద్ధం ఫలితంగా వెలువడిన ఆధునిక కవిత్వ ధోరణి

1. చైతన్య స్రవంతి
2. డాడాయిజం
3. మార్క్సిజమ్
4. అధివాస్తవికతా వాదం

105. "కొయ్య బొమ్మలె మెచ్చు కళ్ళకు కోమలులు సారెక్కునా" అన్నవారు

1. శ్రీశ్రీ
2. దేవులపల్లి కృష్ణశాస్త్రి
3. సి.నారాయణరెడ్డి
4. గురజాడ అప్పారావు

106. కాంతం పాత్రను సృష్టించి తెలుగు కథా ప్రపంచంలో సుప్రసిద్ధుడైన వారు

1. మునిమాణిక్యం నరసింహారావు
2. గురజాడ అప్పారావు
3. పానుగంటి లక్ష్మీనరసింహారావు
4. కూచి నరసింహం పంతులు

107. ఆంగ్ల కవిత్వ ప్రభావం వల్ల ఆధునిక తెలుగు కవిత్వంలో ఈ లక్షణం బాగా వ్యాపించింది.

1. దేవతల వర్ణన
2. అతిశయోక్తి
3. ఆత్మాశ్రయరీతి
4. పాండిత్య ప్రదర్శన

108. తొలిసారిగా అంతర్జాతీయ కథానికల పోటీలో బహుమతి పొందిన తెలుగు కథ

1. దిద్దుబాటు
2. గాలివాన
3. కలుపుమొక్కలు
4. పడవ ప్రయాణం

109. బోయి భీమన్నకు "కేంద్ర సాహిత్య అకాడమీ" బహుమతి తెచ్చిన రచన

1. గుడిసెలు కాలిపోతున్నై
2. పాలేరు
3. దీపశిఖ
4. పిల్లీశతకం

110. భాగవతుల సదాశివశంకరశాస్త్రి కలం పేరు

1. అజంతా
2. ఆత్రేయ
3. ఆరుద్ర
4. దేవీప్రియ

111. ఒక జాతి ప్రధాన భాషాంతర్గతమై, పరిమిత ప్రదేశమును బట్టి గాని ఉపయోగి వర్గమును బట్టిగాని ఏర్పడిన భాషా విశేషము

1. గ్రాంథిక భాష
2. అన్యదేశ్య భాష
3. మాండలిక భాష
4. మాతృభాష

112. పూర్వమండలంలో 'గంటె' అనే ధాన్య విశేషాన్ని మధ్యమండలంలో ఇలా అంటారు.

1. తైద
2. రాగి
3. కాళ్ళు
4. సజ్జ

113. గిడుగు రామమూర్తి పంతులు గారి దృష్టిలో వ్యావహారిక భాష

1. మృతభాష
2. జీవద్భాష
3. కృతకము
4. శైథిల్యము

114. స్వార్థత్యాగమును పురిగొల్పినది - దీని వ్యావహారిక రూపం

1. స్వార్థత్యాగమ్మును పురిగొల్పినది
2. స్వార్థత్యాగంబును పురిగొల్పినది
3. స్వార్థత్యాగాన్ని పురికొల్పింది
4. స్వార్థత్యాగమ్మున్ బురిగొల్పింది

115. మాండలికావస్థలోనున్న భాషయందు కావ్యములు పుట్టి, సభలు జరుగుచుండి, విచారణలు ప్రబలినప్పుడు ఆ భాషకు ...

1. స్థయిర్యము గలుగును
2. స్థయిర్యము సడలును
3. క్షీణత గలుగును
4. వృద్ధి గలుగదు

116. కింది వానిలో శిష్టవ్యవహార శైలి ననుసరించిన వాక్యం

1. ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని
2. ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను
3. ఆ సన్యాసి జెప్పింది యిని శానా దుక్కమొచ్చింది
4. ఆ పరివ్రాజకుడు సెప్పినది విని మిగుల ఖిన్నుడనయితిని

117. అర్థవ్యాకోచమునకు ఉదాహరణ

1. అయోమయము
2. చీర
3. తద్దినము
4. సంభావన

118. విశాలార్థమును బోధించే పదం కుంచితార్థాన్ని బోధిస్తే

1. అర్థసౌమ్యత
2. అర్థగ్రామ్యత
3. అర్థవ్యాకోచము
4. అర్థసంకోచము

119. అర్థగ్రామ్యతకు ఉదాహరణ

1. సభికులు
2. స్వస్తి
3. కంపు
4. దీర్ఘనిద్ర

120. "ష" వర్ణము

1. తాలవ్యము
2. మూర్ధన్యము
3. అంతస్థము
4. అనునాసికము

121. స్థాన, కరణ, ప్రయత్నాలనే త్రివిధ కార్యసంయోగం వల్ల కలిగేది

1. వాగుత్పత్తి
2. వాగింద్రియ నిర్మాణం
3. వాక్చతురత
4. వాక్యనిర్మాణం

122. అంతస్థములు

1. ప-ఫ-బ-భ
2. క-చ-ట-త-ప
3. శ-ష-స-హ
4. య-ర-ల-వ

123. "శబ్దార్థౌ సహితౌ కావ్యమ్" అని నిర్వచించినవాడు

1. జగన్నాథుడు
2. ఆనందవర్ధనుడు
3. వామనుడు
4. భామహుడు

124. ప్రాచీనాలంకారికులు చెప్పిన కావ్య ప్రయోజనాలన్నీ ఒక చోట కుదించి చెప్పినవాడు

1. అభినవగుప్తుడు
2. మమ్మటుడు
3. భరతుడు
4. దండి

125. "ప్రతిభావ్యుత్పత్త్యోః ప్రతిభా గరీయసి" అని తెల్పిన లక్షణ గ్రంథం

1. రసగంగాధరము
2. కావ్యప్రకాశము
3. ధ్వన్యాలోకము
4. ప్రతాపరుద్ర యశోభూషణము

126. ఆనందోపదేశములు

1. కావ్యప్రయోజనాలు
2. కవిత్వ హేతువులు
3. వ్యాకరణ ప్రయోజనాలు
4. ఛందో ప్రయోజనాలు

127. "శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్లు ఆ తర్వాతే..."
ఈ మాటలన్న వారు

1. కందుకూరి రాజ్యలక్ష్మి
2. శోభాలత
3. పావలా శ్యామల
4. షావుకారు జానకి

128. "ఆడినమాట" పాఠంలోని ఇతివృత్తం.

1. నైతిక విలువలు
2. ప్రకృతి పరిశీలన
3. వ్యక్తిత్వ వికాసం
4. భాషాభిరుచి

129. మధుకరం పదానికి అర్థం

1. పద్మం
2. తుమ్మెద
3. పుప్పొడి
4. దోమ

130. తన గ్రామాభివృద్ధికి అతడు భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు
భగీరథ ప్రయత్నం అనే జాతీయానికి వివరణ

1. ఆలోచన చేయడం
2. వెనుకంజవేయడం
3. పూర్తిగా అర్థం చేసుకోవడం
4. విజయం సాధించేటంతవరకు వదలని ప్రయత్నం

131. అభ్యుదయం - విడదీస్తే

1. అభ్యు + ఉదయం
2. అభ్యు + దయం
3. అభి + ఉదయం
4. అభి + యుదయం

132. భగవంతుడు నా మాటలకు శక్తిని ప్రసాదించాడు.
ఈ వాక్యాన్ని కర్మణి వాక్యంగా మారిస్తే ...

1. భగవంతునిచే నామాటలకు శక్తిని ప్రసాదించాడు
2. భగవంతునిచే నామాటలకు శక్తి ప్రసాదించబడింది
3. భగవంతుడు నామాటలచే శక్తి ప్రసాదించబడింది
4. భగవంతుడు నామాటలకు శక్తిని ప్రసాదించాడు

133. "కష్టపడి పనిచేస్తే ఫలితం దానంతటదే వస్తుంది" ఈ వాక్యం

1. క్త్వార్థం
2. శత్రర్థకం
3. అనుమత్యర్థకం
4. చేదర్థకం

134. తల్లి ప్రేమలాంటి చల్లని నీడనిచ్చే వేపచెట్టు !!
ఈ వాక్యంలో ఉన్న అలంకారం.

1. అతిశయోక్తి అలంకారం
2. ఉపమాలంకారం
3. యమకాలంకారం
4. రూపకాలంకారం

135. "మడుగుకు జని కాళీయుని
పడగలపై భరతశాస్త్ర పద్ధతి వెలయన్..."
ఈ పద్యపాదాల్లో "భరతశాస్త్ర పద్ధతి" తెలిపే కళ.

1. కవిత్వం
2. శిల్పం
3. నాట్యం
4. సంగీతం

136. మాటకు బ్రాణము సత్యము
కోటకు బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్
పై పద్యపాదాలను బట్టి మాటకు ప్రాణం

1. మాట
2. ప్రాణం
3. భటులు
4. నిజం

137. అప్పకవి మతంలో “కావ్యం రెండు విధాలు - ప్రబంధం, చాటు ప్రబంధం అని. సంస్కృతంలో సర్గలూ, తెలుగులో ఆశ్వాసాలు ఉండేది ప్రబంధం. సంఖ్యాబద్ధాలు, అసంఖ్యాబద్ధాలు అని చాటుప్రబంధాలు రెండు విధాలు.

పై గద్యంలో తెలుగు ప్రబంధ భాగాలు

1. సర్గలు
2. ఆశ్వాసాలు
3. సంఖ్యాబద్ధాలు
4. అసంఖ్యాబద్ధాలు

138. కింది వానిలో అప్యర్థక వాక్యం

1. వాడికి చదివినా మార్కులు ఎక్కువ రాలేదు.
2. వాడికి చదవకపోతే మార్కులు వస్తాయా?
3. అతడు దిగంబరకవి అయితే బట్టలు వేసుకున్నాడేం?
4. నువ్వు నిన్న సాయంకాలం వచ్చివుంటే సినిమాకు వెళ్ళేవాళ్ళం.

139. “అవధానం కలిగించడానికి మనకు నిరంతరం తోడ్పడే మానసిక ప్రక్రియ అభిరుచి” అన్నది

1. రాస్
2. బ్లూమ్
3. బి.ఎన్.ఝా
4. ఆర్.హెచ్.దవే

140. 'అరసున్నలు, త్రికసంధులుండటం' ఈ భాషాలక్షణం

1. గ్రాంథిక భాష
2. వ్యావహారిక భాష
3. ఆధునిక భాష
4. సంకేత భాష

141. లిఖితరూప పదాలను చూసి వాగింద్రియాల సహాయంతో ఉచ్చరించి అందలి భావాన్ని గ్రహించడం

1. శ్రవణం
2. భాషణం
3. లేఖనం
4. పఠనం

142. జిహ్వాగ్రం, జిహ్వామూలం, గళగర్తం అనేవి

1. కరణాలు
2. స్థానాలు
3. అనునాసికాలు
4. ఓష్ఠ్యాలు

143. 'మానవుని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తియుక్తులను సామర్థ్యాలను గుర్తించి, సమగ్రంగా బహిర్గతమొనరించే సాధనం విద్య'' అన్నది

1. రవీంద్రనాథ్ ఠాగూర్
2. కొమర్రాజు లక్ష్మణరావు
3. మహాత్మాగాంధీ
4. క్రో అండ్ క్రో

144. పాఠ్యపుస్తక లక్ష్యం, రూపొందిన విధానం, బోధనా లక్ష్యాల సాధనకు, అది తోడ్పడే విధానం గురించి తెలిపేది

1. తొలిపలుకు
2. అభ్యాసాలు
3. కృషిపుస్తకం
4. గౌణవాచకం

145. నియంత్రిత అధ్యయనానికి మరొక పేరు

1. క్షుణ్ణ అధ్యయనం
2. పర్యవేక్షణాత్మక అధ్యయనం
3. ప్రశంసాత్మక అధ్యయనం
4. నిర్ణయాత్మక అధ్యయనం

146. శిశుమనస్తత్వానికి అనుకూలమైన వ్యాకరణ బోధనా పద్ధతి.

1. శాస్త్రపద్ధతి
2. సంప్రదాయ పద్ధతి
3. ప్రాచీన పద్ధతి
4. అనుమానోపపత్తి పద్ధతి

147. శ్రవణ బోధనోపకరణాలు

1. రేడియో, టేప్‌రికార్డర్
2. ధర్మాకోల్, బంకమట్టి
3. ప్యానల్ బోర్డ్, ఫ్లాష్ కార్డ్
4. పటాలు, కార్టూన్లు

148. పాఠశాల పత్రికకు సహాయ సంపాదకులు

1. ఉపాధ్యాయబృందం
2. విద్యార్థులు
3. భాషోపాధ్యాయులు
4. ప్రధానోపాధ్యాయులు

149. విద్యార్థి తాను గతంలో నేర్చుకున్న విషయాలను కొత్త సన్నివేశంలో ఉపయోగించడం

1. జ్ఞానం
2. అవగాహన
3. వినియోగం
4. అభిరుచి

150. ఒక పాఠం పూర్తికాగానే నిర్ణయించుకున్న లక్ష్యాలు నెరవేరిందీ లేనిదీ తెలుసుకొనే మూల్యాంకనం

1. సంగ్రహణాత్మక మూల్యాంకనం
2. పర్యవేక్షణ మూల్యాంకనం
3. మౌఖిక మూల్యాంకనం
4. నిర్మాణాత్మక మూల్యాంకనం